రూ.20 కోట్లతో పరిశోధన కేంద్ర భవనం

- రూ.7.95 కోట్లతో లెక్చర్ గ్యాలరీలు
- ఏఎంసీ అభివృద్ధికి ముందుకొచ్చిన పూర్వ విద్యార్థులు

వన్‌టౌన్, న్యూస్‌టుడే: ఆంధ్ర వైద్య కళాశాల (ఏఎంసీ) అభివృద్ధికి పూర్వ విద్యార్థులు అందిస్తున్న సహాయాన్ని వైద్యారోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ ప్రశంసించారు. కళాశాల ఆవరణలో రూ.20 కోట్లతో నిర్మించిన అత్యాధునిక క్లినికల్ అండ్ బయోమెడికల్ పరిశోధన కేంద్ర భవనాన్ని త్వరలో ప్రారంభించనున్నట్లు తెలిపారు. విద్యార్థులకు ఉపయోగపడేలా రూ.7.95 కోట్ల ఖర్చుతో లెక్చర్ గ్యాలరీలను నిర్మించడానికి ఉత్తర అమెరికాలో స్థిరపడిన ఏఎంసీ పూర్వ విద్యార్థుల సంఘం (అంకానా) ముందుకొచ్చిందన్నారు. డీఎంఈ నుంచి వచ్చిన ఈ ప్రతిపాదనలకు ఆమోదం తెలిపినట్లు మంత్రి తెలిపారు. పరిశోధన కేంద్రం నిర్మాణానికి అవసరమైన రూ.20 కోట్లు అంకానా సమకూర్చింది. 20 వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో నిర్మించిన ఈ కేంద్రం అందుబాటులోకి వస్తే వైద్య పరిశోధనలకు కొత్త వేదికగా నిలవనుంది. 300 మంది కూర్చొనే సామర్థ్యంతో కూడిన లెక్చర్ హాళ్లు, క్లోక్ రూమ్‌లతో కూడిన మూడు అంతస్తుల భవనాన్ని అంకానా చేయూతతో నిర్మించనున్నట్లు పేర్కొన్నారు. కేజీహెచ్‌లో తల్లిపాల బ్యాంకు ఏర్పాటుకు అంకానా సాయం అందించిందన్నారు. కళాశాల శతాబ్ది ఉత్సవాల సందర్భంగా రూ.50 కోట్ల ఖర్చుతో శతాబ్ది భవనాన్ని ఇప్పటికే నిర్మించిందని తెలిపారు. రూ.60 కోట్ల ఖర్చుతో మాతా, శిశు సంరక్షణ భవన నిర్మాణానికి అంకానా ముందుకొచ్చిందని కొనియాడారు. వందేళ్ల చరిత్ర కలిగిన ఏఎంసీ అభివృద్ధికి నిస్వార్థంగా నిధులు సమకూర్చుతూ భావి వైద్యులకు స్ఫూర్తిగా నిలుస్తున్న అంకానా ప్రతినిధుల బృందాన్ని మంత్రి అభినందించారు.



నారీ.. సులువుగా సవారీ

భారీ వాహనాలను నడుపుతున్న నగర మహిళలు


కంచరపాలెం, న్యూస్‌టుడే

అన్ని రంగాల్లో నగర మహిళలు దూసుకెళుతున్నారు. ఇప్పటి వరకు బైక్, కార్లు నడుపుతున్న వీరు.. ఇప్పుడు భారీ వాహనాలపై దృష్టి పెట్టారు. భయం, బెరుకూ లేకుండా వాటిని అలవోకగా నడిపేస్తున్నారు. ఇటీవల పలువురు మహిళలు కంచరపాలెం ప్రభుత్వ పాత ఐటీఐలో హెవీ వెహికల్ డ్రైవింగ్ (బస్సు)శిక్షణను విజయవంతంగా పూర్తి చేశారు. భారీ వాహనాలను నడపడంలో తాము పురుషులకు తీసిపోమని నిరూపించారు. ప్రస్తుతం వివిధ ఉద్యోగాల కోసం సన్నద్ధతలో ఉన్న ఆయా మహిళలు తమ డ్రైవింగ్ ప్రస్థానాన్ని వివరిస్తున్నారిలా..




బస్సును నడుపుతున్న మహిళ

భర్త ప్రోత్సాహంతో.. ఓ సంస్థ ద్వారా చెన్నైలో నేవీ ఉద్యోగం వచ్చింది. పిల్లలు చిన్నవారు కావడంతో అంత దూరం వెళ్లలేకపోయాను. భర్త దేముడు లారీ డ్రైవర్. ఆయన ప్రోత్సాహం, నాకున్న ఆసక్తి డ్రైవింగ్ నేర్చుకునేలా చేసింది. అంతకు ముందు ఐటీఐలో డీజిల్ మెకానిక్ ట్రేడ్ పూర్తి చేశాను. ఆర్టీసీలో డ్రైవరు ఉద్యోగానికి ఎంపిక కావాలన్నదే నా కోరిక.



– వి.నూకరత్నం, నాతయ్యపాలెం

బ్రేక్ ఇన్‌స్పెక్టర్ ఉద్యోగం సాధిస్తా.. బీటెక్‌లో మెకానికల్ కోర్సు పూర్తి చేశా. ప్రభుత్వ ఉద్యోగం సాధించాలనే లక్ష్యంతో హెవీ వెహికల్ డ్రైవింగ్‌లో శిక్షణ తీసుకున్నా. ఇటీవల బ్రేక్ ఇన్‌స్పెక్టర్ ఉద్యోగం కోసం దరఖాస్తు చేశా . ప్రస్తుతం దాని కోసమే సన్నద్ధమవుతున్నా. – ఎ.వర్ష, తాటిచెట్లపాలెం



మొదట్లో భయం వేసింది.. నా భర్త యగ్నేశ్వర్, నేను ముందు ఫోర్ వీలర్ నడపడం నేర్చుకున్నాం. హెవీ వెహికల్ నడపాలంటే ముందు చాలా భయం వేసింది. తర్వాత ధైర్యం కూడగట్టుకుని శిక్షణ పూర్తి చేశా. తర్వీదులో నైపుణ్యం పెరిగి భయం పోయింది. ఇప్పుడు బాగా వాహనం నడపడం నేర్చుకోగలిగా. ప్రభుత్వ పాత ఐటీఐలో ఇస్తున్న శిక్షణ ఎంతో మందికి ఉపయుక్తంగా ఉంది. - బి.దివ్యజ్యోతి, ఆశీల్‌మెట్ట



చిన్ననాటి నుంచే ఆసక్తి.. చిన్నప్పటి నుంచి డ్రైవింగ్ అంటే చాలా ఇష్టం. అందుకే ప్రభుత్వ ఐటీఐలో హెవీ వెహికల్ డ్రైవింగ్‌లో శిక్షణ తీసుకున్నా. ప్రస్తుతం బులెట్‌తోపాటు లారీలను కూడా నడిపేస్తున్నా ఆర్టీసీలో డ్రైవర్ ఉద్యోగం కోసం ఇటీవల దరఖాస్తు చేశా. తప్పకుండా ఉద్యోగం సాధిస్తాననే నమ్మకం ఉంది.
– పి.లలిత, జ్ఞానాపురం



PUBLIC NOTICE

The General Public are hereby informed that one of my client intends to purchase the below mentioned schedule property from (1) Sri Kadimisetti Gandhi, S/o. late Sri China Veeraswamy, R/o. Balajinagar, Siripuram and (2) Sri Kadimisetti Lakshminarayana, S/o. late Sri China Veeraswamy, R/o. Lalitha Colony, Dabagardens, Visakhapatnam. If anyone is having any objection or claim or right over the schedule property, it must be brought to the notice of the undersigned, in writing, within Seven days from today or otherwise my client will proceed with the sale transaction by getting a registered sale deed executed by the vendors, as if there are no objections or claims. The objections or claims, in any manner, raised afterwards will not bind my client.

SCHEDULE OF THE PROPERTY:

The tiled house in dilapidated condition, bearing D.No. 29-13-36 with assessment no. 1086182746, situated in an extent of 220 Sq.yards, survey no. 1457 of Allipuram ward, Block no.42, Lalitha Colony, Dabagardens, Visakhapatnam, within the limits of Greater Visakhapatnam Municipal Corporation, and the property is bounded as follows:

East : Property of K. Chinnamma
South : 10 feet road
West : Property of Ketharam Chowdary
North : 60 feet road

BVRR ASSOCIATES
B.V.RAMANJANEYA RAO
B.CHITTARANJAN KUMAR & B.V. KALPANA
Advocates, D.No. 49-28-9, Madhuranagar, Visakhapatnam-530016, Ph: 9848483399

ఘనంగా క్రీస్తు రక్షకుని యాత్రా మహోత్సవం

జ్ఞానాపురం, న్యూస్‌టుడే: సర్వ మానవాళికి ఏసుక్రీస్తు రక్షకుడని విశాఖ అగ్ర పీఠాధిపతి డాక్టర్ ఉడుమల బాల పేర్కొన్నారు. జ్ఞానాపురం వద్ద రక్షణగిరి పుణ్యక్షేత్రంపై మంగళవారం క్రీస్తు రక్షకుని యాత్రా మహోత్సవం ఘనంగా జరిగింది. ఇందులో భాగంగా ఫాదర్ జోసఫ్ ప్రభాకర్ దివ్యసత్ప్రసాద ఆరాధన నిర్వహించారు. సాయంత్రం 5 గంటలకు క్రీస్తు స్వరూప తేరును పుర వీధుల్లో నుంచి ప్రార్థనలతో రక్షణగిరి పుణ్యక్షేత్రం వరకు ఊరేగించారు. అనంతరం విశాఖ అగ్ర పీఠాధిపతి డాక్టర్ ఉడుమల బాల దివ్యబలిపూజ అర్పించి విశ్వాసులను ఉద్దేశించి ప్రసంగించారు. ఫాదర్లు జొన్నాడ జాన్‌ప్రకాశ్, దుగ్గింపూడి బాలశౌరి, అనిల్, సునీల్ చర్చి ఫాదర్లు, సిస్టర్లు, పెద్దఎత్తున విశ్వాసులు పాల్గొన్నారు.



దివ్యబలిపూజను అర్పిస్తున్న విశాఖ అగ్ర పీఠాధిపతి డాక్టర్ ఉడుమల బాల

వైద్యవృత్తికి సేవ, నిబద్ధతే నిజమైన ఆభరణాలు

కొమ్మాది, న్యూస్‌టుడే: వైద్యవృత్తికి సేవ, నిబద్ధతే నిజమైన ఆభరణాలని డాక్టర్ ఎన్టీఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయం ఉపకులపతి డాక్టర్ పి.చంద్రశేఖర్ పేర్కొన్నారు. మారికవలసలో గాయత్రి విద్యాపరిషత్తు ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హెల్త్ కేర్ అండ్ మెడికల్ టెక్నాలజీ ఆధ్వర్యంలో మంగళవారం రాత్రి ఫ్రెషర్స్ డే వేడుకలు ఉత్సాహంగా జరిగాయి. వేడుకలకు ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ వైద్యవృత్తిలో అభ్యసనశైలి, అంకితభావం, క్రమశిక్షణ, వృత్తిపరమైన నైతిక విలువలు పాటించాలని సూచించారు. విద్యార్థులు భయాలను వీడి ధైర్యంగా తమ లక్ష్యాల వైపు అడుగులు వేయాలని కోరారు. వేడుకల్లో డీన్ ఆచార్య ఎన్.సుబ్బారావు, మెడికల్ సూపరింటెండెంట్ ఆచార్య పి.అశోక్‌కుమార్, గాయత్రి విద్యాపరిషత్తు కోశాధికారి ఆచార్య పి.రాజగణపతి, కార్యదర్శి ఆచార్య పి.సోమరాజు, పాలకమండలి సభ్యులు ఆచార్య వి.ఎస్.ఆర్.కె.ప్రసాద్, జీవీపీ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హయ్యర్ లెర్నింగ్ అండ్ రీసెర్చ్ వైస్ ఛాన్సలర్ ఆచార్య పి.ఎస్.అవధాని తదితరులు విద్యార్థులనుద్దేశించి మాట్లాడారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టు కున్నాయి.



జ్యోతి వెలిగిస్తున్న డాక్టర్ ఎన్టీఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య పి.చంద్రశేఖర్

కేఆర్‌సీసీ ఉప కలెక్టర్ బదిలీ

వన్‌టౌన్, న్యూస్‌టుడే: కలెక్టరేట్‌లో కేఆర్‌సీసీ ఉప కలెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్న శేషశైలజను ప్రభుత్వం బదిలీ చేసింది. అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరులో గిరిజన సంక్షేమ శాఖ ప్రత్యేక ఉప కలెక్టర్‌గా నియమిస్తూ ఉత్తర్వులు వెలువడ్డాయి. ప్రస్తుతం ఆమె పెందుర్తి నియోజకవర్గ ఓటరు నమోదు అధికారి (ఈఆర్వో)గా సేవలందిస్తున్నారు. ఈ నెలాఖరున తుది ఓటరు జాబితాలు వెలువరించాల్సి ఉండటంతో ఎన్నికల సంఘం పరిధిలో ఉన్నారు. ఈ నేపథ్యంలో బదిలీ ఉత్తర్వులు వెలువడటంతో రిలీవ్ చేసే విషయమై స్పష్టత ఇవ్వాలని కోరుతూ కలెక్టరేట్ అధికారులు సీసీఎల్‌ఎకు లేఖ రాస్తున్నారు. అక్కడి నుంచి వచ్చే ఆదేశాల మేరకు నిర్ణయం తీసుకోవాలని ఉన్నతాధికారులు భావిస్తున్నారు.

శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

SHRIRAM Finance

రిజిస్టర్డు కార్యాలయం : శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032
జోనల్ ఆఫీస్ : డి.నెం.29-37-141, 2వ అంతస్తు, రామ మందిరం దగ్గర, ఏలూరు రోడ్డు, విజయవాడ-520002. బ్రాంచ్ ఆఫీస్ : గుడివాడ

స్వాధీనత ప్రకటన

మెస్సర్స్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (గతంలో **'శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్'** గా పిలువబడేది. ఎన్‌సిఎల్‌టి బెంచ్-II, చెన్నై, తేది.09-11-2022 యొక్క ఉత్తర్వుల ప్రకారం శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ లిమిటెడ్‌లో విలీనమైనది మరియు శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్‌గా మార్చబడినది) మరియు ఆ తర్వాత (30-11-2022 తేది నాటి కార్పొరేట్ ఫైనాన్స్ మంత్రిత్వశాఖ లేఖ) ద్వారా **శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా** తిరిగి పేరు పెట్టుటకు ఆమోదం పొందిన మేము కంపెనీల చట్టం, 2013 క్రింద రిజిస్టర్డ్ కంపెనీ అయి ఉన్నాము మరియు శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032 మరియు **అధీకృత అధికారి కార్యాలయం : శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, డి.నెం.25/300,301, ఐసిఐసిఐ బ్యాంక్ ఎదురు, బుట్టాయిపేట, మచిలిపట్నం-521001, కృష్ణా జిల్లా మరియు బ్రాంచ్ ఆఫీస్ గుడివాడ కలిగి** నాన్ బ్యాంకింగ్ ఫైనాన్స్ బ్యాంకింగ్ బిజినెస్‌ను నడుపుటకు ఆర్‌బిఐ వద్ద కూడా రిజిస్టర్డ ఉన్నాము. (ఇక నుండి మమ్మల్ని కంపెనీ/ఋణదాతగా సూచిస్తారు).

బకాయిసొమ్ము చెల్లించడంలో ఋణగ్రహీతలు విఫలమైనందున సదరు చట్టంలోని సెక్షన్ 13(4) తో అనుబంధమైన సదరు రూల్స్ నందలి రూలు 8 ప్రకారం సంక్రమించిన అధికారములను వినియోగిస్తూ దిగువ పేర్కొన్న ఆస్తిని **ది.14-11-2026 న లాంఛనముగా స్వాధీనం చేసుకోవడమైనదని** ఋణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలముగా తెలియజేయడమైనది.

ఋణగ్రహీతల యొక్క పేరు మరియు చిరునామా :

1) బొబ్బిలి దిలీప్ కుమార్, తండ్రి: బొబ్బిలి భూషణం, నివాసం: డి.నెం.4-289-1ఎ, గంగానమ్మ వీధి, గుడివాడ, కృష్ణా జిల్లా, ఆంధ్రప్రదేశ్, పిన్‌కోడ్-521301.

2) బొబ్బిలి శిరీష, తండ్రి: బొబ్బిలి భూషణం, నివాసం: డి.నెం.516-ఎ, ఉక్కు నగరం, పెదగంట్యాడ, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్, పిన్‌కోడ్-520032.

3) బొబ్బిలి భూషణం, తండ్రి: జాన్ విల్లయ్య, నివాసం: డి.నెం.516/ఎ, ఉక్కు నగరం, పెదగంట్యాడ, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్, పిన్‌కోడ్-520032.

డిమాండ్ నోటీసు ప్రకారం బకాయి సొమ్ము రూ.21,25,715/- (అక్షరాల ఇరవై ఒక్క లక్షల ఇరవై ఐదు వేల ఏడు వందల పదిహేను రూపాయలు మాత్రమే)

లోన్ అకౌంట్ నెంబరు : GUDVDTF2305300001.

డిమాండ్ నోటీసు తేది : 29-06-2026.

స్థిరాస్తుల వివరములు

బొబ్బిలి శిరీషకు చెందిన స్థిరాస్తి వివరములు: కృష్ణా జిల్లా, గన్నవరం సబ్ రిజిస్ట్రీ, ఉంగుటూరు మండలం, పొట్టిపాడు గ్రామం మరియు గ్రామ పంచాయతీ ఏరియా, వార్డు నెం.2, ఆర్.ఎస్ నెం.362/1, ఉప విభజన తరువాత ఆర్.ఎస్ నెం.362/1ఎ నందలి 290 చ.గ.లు లేదా 242.44 చ.మీ.ల విస్తీర్ణం గల స్థలం అందులో డోర్ నెం.2-115తో గల పూరిల్లుకు సంబంధించిన యావదాస్తి. **దీనికి హద్దులు: తూర్పు:** బొబ్బిలి బాలాస్వామి యొక్క ఆస్తి, **దక్షిణం:** కాంద్ర సత్యనారాయణ యొక్క ఆస్తి, **పడమర:** బావి స్థలం, **ఉత్తరం:** ఉమ్మడి మార్గము.

సాధారణ ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా **(యస్‌యఫ్‌యల్)** అధీకృత అధికారి పైన పేర్కొనబడిన స్థిరాస్తులను ఋణగ్రహీతల నుండి లాంఛనముగా స్వాధీనత తీసుకొనడమైనది. ఈ నోటీసు తరువాత ఏ వ్యక్తికి విక్రయించుట గాని, ట్రాన్స్‌ఫర్ చేయుట గాని, లీజు లేదా తనఖాఆస్తులను దారి మళ్ళించుట గాని యస్‌యఫ్‌యల్ వారి లిఖితపూర్వక అనుమతి లేకుండా చేయరాదు.

తేది : 14-11-2026, ప్రదేశం: విజయవాడ.
సం/- అధీకృత అధికారి, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

వైద్య సేవల ధరల నియంత్రణకు ప్రణాళికలు

పరవాడ, న్యూస్‌టుడే: విశాఖలోని ఏపీ మెడ్‌టెక్‌జోన్ (ఏఎంటీజెడ్)లో మంగళవారం కేఏ హెచ్‌టీ, ఎంక్యూసీఐ, ఏఎంటీజెడ్ సంయుక్తంగా ఆరోగ్య సేవల ధరల విధాన సదస్సు-2026 నిర్వహించారు. సదస్సును మెడ్‌టెక్‌జోన్ సీఈవో, కేఏ హెచ్‌టీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డాక్టర్ జితేంద్ర శర్మ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైద్య సేవల ధరల నియంత్రణకు ముందస్తు ప్రణాళికతో కూడిన శాస్త్రీయ విధానం అవసరమన్నారు. ధరల నియంత్రణలో సమస్యలు తలెత్తిన తర్వాత స్పందించే విధానం కన్నా ముందస్తు చర్యలు చేపట్టే విధానానికి మారాలన్నారు. మార్కెట్‌లోకి వచ్చిన తర్వాత ధరల ప్రభావీకరణకు విశ్వసనీయ పద్ధతులు ఏర్పాటు చేయడంపై దృష్టి సారించాలన్నారు. ఎంక్యూసీఐ అధ్యక్షుడు ప్రొఫెసర్ బేజోన్‌కుమార్‌మిశ్రా మాట్లాడుతూ పారదర్శకత, రోగుల సాధికారితకు ఉన్న ప్రాధాన్యాన్ని వివరించారు. ఏహెచ్‌పీఐ ప్రధాన కార్యనిర్వహణాధికారి డాక్టర్ గిరిధర్ జె.గ్యాని మాట్లాడుతూ వాస్తవ వ్యయాలకు అనుగుణంగా నాణ్యతను కాపాడే విధానాలు అవసరమన్నారు. ఈ సందర్భంగా విధాన రూపకర్తలు, నియంత్రణ సంస్థల ప్రతినిధులు, పరిశోధకులు, ఔషధ, వైద్య సాంకేతిక రంగాల ప్రతినిధులు పాల్గొని పారదర్శకమైన, ఆధారపూర్వకమైన ఆరోగ్య ధరల విధానంపై చర్చించారు. కార్యక్రమంలో మెడ్‌టెక్ జోన్ ప్రతినిధులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మెడ్‌టెక్‌జోన్ సీఈవో డాక్టర్ జితేంద్రశర్మ

ఇంట్లో చోరీకి యత్నం.. ముగ్గురు యువకుల పట్టివేత

పీఎంపాలెం, న్యూస్‌టుడే: ఇంట్లో చోరీకి యత్నించిన ముగ్గురు యువకులను స్థానికులు పట్టుకుని పోలీసులకు అప్పగించిన ఘటన మారికవలసలో మంగళవారం చోటుచేసుకుంది. మారికవలసకు చెందిన గరికిన లక్ష్మి ఉదయం 7 గంటల సమయంలో ఇంటి తలుపులు తెరిచి బయటకు వెళ్లారు. ఈ సమయంలో గుర్తుతెలియని ముగ్గురు యువకులు ఇంట్లోకి చొరబడ్డారు. అరగంట అనంతరం ఇంటికి తిరిగి వచ్చిన లక్ష్మి లోపల ఉన్న వ్యక్తులను గమనించి దొంగ లంటూ బిగ్గరగా కేకలు వేశారు. దీంతో చుట్టుపక్కల వారు అప్రమత్తమై వారిని పట్టుకుని దేహశుద్ధి చేసి పీఎంపాలెం పోలీసులకు అప్పగించారు. నిందితులను పాత డెయిరీఫాంకు చెందిన యెడ్డు సుశాంత్ అలియాస్ చెర్రీ (19), ఎంవీపీ కాలనీ ఉషోదయ కూడలికి చెందిన అంజూరి సాయిసూర్య (19), దసపల్లా హిల్స్‌కు చెందిన నల్లూరి యశ్వంత్ (19)గా గుర్తించారు. నిందితుల వద్ద మధుమేహానికి ఉపయోగించే ఖాళీ సిరంజీలు, పెదవులకు రాసుకునే లిప్‌స్టిక్‌లు లభించడంతో స్థానికులు వాటిని మత్తు పదార్థాలుగా అనుమానించారు. ఇవి మత్తు పదార్థాలు కావని, కేవలం మత్తు వస్తుందన్న భ్రమతో కొందరు యువకులు లిప్‌స్టిక్, ఫెవిక్విక్, సైకిల్ ట్యూబ్ సొల్యూషన్, వైట్నర్ పీలుస్తుంటారని పోలీసులు స్పష్టం చేశారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు పీఎంపాలెం నేర విభాగ ఎస్.ఐ.సూర్యప్రకాష్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



యువకులను స్తంభానికి కట్టేసిన స్థానికులు



యువకుల వద్ద దొరికిన ఖాళీ సిరంజీలు, లిప్‌స్టిక్‌లు, చాకులు తదితర సామగ్రి

రేబిస్‌తో మరణం.. వివరణ కోరిన ఉన్నతాధికారులు

మధురవాడ, న్యూస్‌టుడే: మారికవలసకు చెందిన ఓ వ్యక్తి ఇటీవల రేబిస్ వ్యాధితో మృతిచెందినట్లు తెలిసింది. కొంతకాలం కిందట ఆయనను కుక్క కరవగా సకాలంలో టీకా వేయించుకోకపోవడంతో మృతిచెందినట్లు సమాచారం. ఈ ఘటనతో భయాందోళనకు గురైన మృతుడి చుట్టుపక్కల వారు, సహచరులు సుమారు ఐదుగురు ఇటీవల టీకా వేయించుకోవాలని మధురవాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వెళ్లినట్లు తెలిసింది. ఆసుపత్రి సిబ్బంది వారికి సకాలంలో టీకాలు వేయలేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. తమ వద్దకు వచ్చిన వారికి టీకాలు వేయకుండా మారికవలస యూపీహెచ్‌సీకి వెళ్లాలని సూచించినట్లు తెలుస్తోంది. ఒకే ప్రాంతం నుంచి పలువురు రేబిస్ టీకా కోసం వచ్చిన విషయాన్ని ఉన్నతాధికారులకు తెలియజేయడంలో సిబ్బంది విఫలమైనట్లు తెలిసింది. ఈ వ్యవహారంపై ఆసుపత్రి సిబ్బందిని వివరణ కోరినట్లు సమాచారం.

అదృశ్యమైన వ్యక్తి అనుమానాస్పద మృతి

పెదవాల్తేరు, న్యూస్‌టుడే: అదృశ్యమైన వ్యక్తి అనుమానాస్పదంగా మృతి చెందిన ఘటన ఇసుకతోటలో చోటు చేసుకుంది. దీనికి సంబంధించి పోలీసులు అందించిన వివరాలిలా ఉన్నాయి. ఇసుకతోట రామాలయం వీధిలో నివాసముంటున్న తెడ్డపు సత్యనారాయణ (58) టైలరింగ్ చేసుకొని కుటుంబ సభ్యులతో జీవనం సాగిస్తున్నారు. సోమవారం ఉదయం కూరగాయలు కొనుగోలు చేస్తానని ఇంటి నుంచి బయటకెళ్లారు. ఎప్పటికి తిరిగి రాకపోవడంతో ఎంవీపీ పోలీసు స్టేషన్లో అదే రోజు ఫిర్యాదు చేశారు. మంగళవారం ఉదయం ఇసుకతోటలోని ఓ షోరూం వెనకాల వ్యక్తి మృతి చెందినట్లు పోలీసులకు సమాచారం రావడంతో సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. ఆయన ఫోటోలు, ఆధారాలు తీసుకొని కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. మృత దేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కేజీహెచ్‌కు తరలించారు. కుటుంబ సభ్యులిచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్సై సీతారాం ఆధ్వర్యంలో కేసు నమోదు చేసి ఏఎస్సై సత్యంకు అప్పగించారు. పలు కోణాల్లో దర్యాప్తు చేస్తున్నారు.



సత్యనారాయణ (పాత చిత్రం)

బ్యూటీషియన్ బలవన్మరణం

పీఎంపాలెం, న్యూస్‌టుడే: మానసిక ఒత్తిడితో ఓ బ్యూటీషియన్ బలవన్మరణానికి పాల్పడినట్లు సీఐ బాలకృష్ణ తెలిపారు. సీఐ వివరాల ప్రకారం... పార్వతీపురం మన్యం జిల్లా సీతంపేట మండలం, దోనిబాయి గ్రామానికి చెందిన గోపాలరావు కుమార్తె సవర త్రివేణి (26) నగరంలో బ్యూటీషియన్‌గా పనిచేస్తున్నారు. గత ఆరు నెలలుగా కొమ్మాది టీచర్స్ లే-అవుట్‌లో నివాసముంటున్నారు. వ్యక్తిగత సమస్యలతో మానసిక ఒత్తిడికి గురవుతున్న ఆమె సోమవారం అర్ధరాత్రి గదిలోని ఫ్యాన్‌కు చీరతో ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డారు. మృతురాలి సోదరుడు సవర వంశీ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్.ఐ. డి.రాము కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

డిసెంబరు 9 నుంచి మార్గశిర మాసోత్సవాలు

వన్‌టౌన్, న్యూస్‌టుడే: పాతనగరంలోని బురుజుపేటలో కొలువైన శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి మార్గశిర మాసోత్సవాల నేపథ్యంలో చేయాల్సిన భద్రతా ఏర్పాట్లు, క్యూలైన్లు, తదితర అంశాలపై పోలీసు అధికారులు ఆరా తీశారు. హార్బర్ సబ్ డివిజన్ ఏసీపీ ఐ.చిట్టిబాబు ఆధ్వర్యంలో పోలీసు అధికారులు మంగళవారం ఆలయానికి వచ్చారు. రీడింగ్ రూమ్ నుంచి ఘోషాసుపత్రి వరకు క్యూలైన్లు, పోలీసు చెక్‌పోస్టు, సీసీ కెమెరాలు, ఆలయం లోపల చేయాల్సిన ఏర్పాట్లపై ఈవో శోభారాణితో చర్చించారు. వచ్చే నెల 9 నుంచి 2027 జనవరి 7 వరకు మార్గశిర మాసోత్సవాలు జరగనున్నాయి. ఆలయ పాలక మండలి ఛైర్మన్ కె.నాగరాజు, ట్రస్టీలు, సహాయ కార్యనిర్వహణాధికారి ఎన్‌వీవీఎన్‌ఏఎన్‌ఎన్ రాజు, ఏఈ కె.సూర్యనారాయణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

20న రాట ఉత్సవం: అమ్మవారి మార్గశిర మాసోత్సవాల నేపథ్యంలో ఈ నెల 20న ఆలయ ఆవరణలో రాట ఉత్సవం నిర్వహించనున్నారు. ఆ రోజు నుంచి ఉత్సవాల నిర్వహణకు ఏర్పాట్లు చేయనున్నారు.



భద్రతా ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఏసీపీ చిట్టిబాబు, ఈవో శోభారాణి తదితరులు

ఇన్విక్టస్ శిక్షణపై గోడపత్రికల ఆవిష్కరణ

అక్కయ్యపాలెం, న్యూస్‌టుడే: జేఈఈ శిక్షణ వ్యవస్థను బలోపేతం చేసేందుకు 'ఇన్విక్టస్ ఇంజినీరింగ్ 2.ఒ' అనే ప్రత్యేక కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు ఆకాష్ ఎడ్యుకేషనల్ సర్వీసెస్ లిమిటెడ్ ప్రతినిధులు తెలిపారు. మంగళవారం డైమండ్ పార్కు సమీపంలోని ఆకాష్ ఇన్‌స్టిట్యూట్‌లో సంస్థ రాష్ట్ర అకడమిక్ హెడ్ ఆర్.వి.ఎస్.ఎన్.మూర్తి, బిజినెస్ హెడ్ పింకూ ప్రసాద్, జాతీయ పి.ఆర్. హెడ్ వరుణ్ సోనీ పాల్గొని గోడ పత్రికలు ఆవిష్కరించారు. కార్యక్రమంలో మేనేజింగ్ డైరెక్టర్, సీఈవో చంద్ర శేఖర్‌రెడ్డి, బ్రాంచి హెడ్ పాండా తదితరులు పాల్గొన్నారు.



గోడపత్రిక ఆవిష్కరిస్తున్న ఆకాష్ ఎడ్యుకేషనల్ సర్వీసెస్ లిమిటెడ్ రాష్ట్ర అకడమిక్ హెడ్ ఆర్.వి.ఎస్.ఎన్.మూర్తి, తదితరులు

చికెన్ ధరలు

(కిలోకి - రూ.లలో)

	వెన్‌కాబ్	బ్యాగ్
ఫారం గేటు	99	90
లైవ్	126	110
డ్రెస్‌డ్	195	190
స్కిన్‌లెస్	221	200

EENADU eClassifieds

BUSINESS SERVICES

లోకేష్ గోల్డ్ లోన్స్ బ్యాంక్/ ప్రైవేట్ తాకట్టులో ఉన్న బంగారాన్ని విడిపించి అదేరోజు మార్కెట్ రేటుకు కొనబడును. ✆ 9848488068, 7799223300.

HEALTH & CARE

మద్యపానం మానేయడం ఎలా? బరువు పెరుగుటకు, జాయింట్ పెయిన్స్‌కు. విశాఖపట్నం: హోటల్ దాక్షాయణి, రైల్వేస్టేషన్ రోడ్, చావలమదుం జంక్షన్. ప్రతీనెల 5, 19 తేదీల్లో మందులు

REAL ESTATE

WANTED

GENERAL

లీజుకు కావలెను. 1.5 నుండి 2 ఎకరముల పంచాయతీ భూమి, మండలాలలో 5 నుండి 7 సంరాలు లీజుకు కావలెను. లీజు అగ్రిమెంట్ కలదు. 9535524005.

PROPERTY FOR SALE

GENERAL

పారిశ్రామిక భూమి అమ్మకానికి: శ్రీకాకుళం జిల్లా, రాజం సమీపంలోని రేగిడి ఆమదాలవలస మండలం, కొండవలస గ్రామంలో ఉన్న Ac.58.20 సెంట్ల భూమి అమ్మకానికి కలదు. రిజర్వు ధర : 7 కోట్లు: ✆ 9848170245.

PROPERTY FOR SALE
For Sale, Gajuwaka VUDA Colony, Near Ayyapa Temple, **167 Sq.Yards, 2BHK, G+2+Terrace, 2 Cars Parking**, East Facing, Only Serious Buyers.
✆ 7075863457

JOBS

We are looking for an experienced Senior Civil Engineer with 7-12 Years of relevant experience in high-rise construction projects. Interested candidates are